# కథ సుఖాంతమే

బి. ఎ. పరీక్షకు వెళ్ళిపోతున్నానని నాకైనా సరిగా తెలిసిందో లేదో... పెళ్ళి సంబంధాలు జట్లుజట్లుగా రావడం మొదలు పెట్టాయి నామీదికి. మొదటిపరీక్ష రాసిన రోజున నాన్నదగ్గర్నుంచి ఉత్తరంవచ్చింది; 'ఆఖరుపరీక్ష అయిన మరుక్షణంలో బయలుదేరి ఇక్కడకు రావలెను. పెట్టె వగైరాలు తరువాత తెచ్చుకున్నను ఫరవాలేదు...'

ఆ ఉత్తరంధోరణి చూస్తేనే తెలుస్తుంది. దానివెనకాల ఏదో కుట్రవుందని.

"అమ్మకుపోయే వెధవ ... కోరినధర ఇచ్చేటప్పుడు కానేదవరైతే నేం?— ఇది నాన్న ఉద్దేశం.

అందుచేతనే మావాళ్ళంతా నన్ను రైలు దిగగానే ముట్టడించి, రెక్కలు విరిచికట్టి ఇంటికి ఈడ్చుకెళ్ళడం అసాధ్యమనితోస్తే ఏ 'పోలీసు గొడుగు' నీడనో ఓ 'పెట్టిపుట్టిన' బ్రహ్మరాక్షసికి కట్టేయడం అసంభవం కాదనే నిర్ణయానికి నేను రావలసివచ్చింది. తత్ఫలితంగా పరీక్షలై ఇరవైరోజులైనా ఇంటికెళ్ళే ప్రయత్నంగురించైనా ఆలోచించలేదు.

ఈలోగా నాన్నా నేనూ కార్డులమీద కత్తులు దూశాం. నాన్న మూర్ఖపుపట్టు చూసి మొండికెత్తాను నేను. నా మొండితనం చూసి మండిపోయాడు నాన్న.

ఆ ఇరవైరోజులూ వాస్తవానికి, ఆదర్శానికి మధ్య ఊగులాడుతూ గడిపాను. కాళ్ళకింద కన్నెలకన్నతల్లుల కన్నీళ్లు—కళ్లెదుట టెన్నిసంతో పోటీపడే కట్నాలు.


## అధైర్య పడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుమూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నంసన్స్,(Estd 1904)
మలకపేట బిల్డింగ్సు-హైద్రాబాద్-8.
(దక్కన్)


మధ్యాన్నపుఎండలాంటి నాన్న కోపంఅంత దుర్భరమైన పరిస్థితిలో...వాస్తవం వడగళ్లు కురిపిస్తుంటే పచ్చని సాహిత్యస్వప్నాల గుబురుల్లో తల దాచుకుందామనుకున్నాను. తల పగలడం తప్పిందికాని చిరుచెమటలా చినుకులు ఒంటి మీద కనపడుతూనే ఉన్నాయి.

ఇరవైరోజులూ అలాగడిపి ఇరవైఒకటో నాటి సాయంకాలం అలా గోదావరి గాలిలోనైనా గుండెను చల్లార్చుకోవచ్చు అనే ఆశతో బయలుదేరాను.

చూడాలికదా అని అద్దంలోకి చూశాను.

"నువ్వు బి. ఎ. పరీక్ష కెళ్ళినవాడిలా... కనీసం పాసుచేసినవాడిలాగానైనా లేవు." చూడగానే చెప్పింది అద్దం.

"జ్యేష్ఠ"

"ఎలాలేనో ఎందుకు! నాక్కావలసింది నేనెలా ఉన్నదీని."

"నీచేతిలో ఆ 'హామ్లెట్' నువ్వు చదివేదే అనిపించకపోతే, ఇన్నాళ్ళనుంచీ నిన్ను చూస్తున్న నేనుకూడా "ఆఁ. ఎవరో ఆవారాలే" అంటే తేలిగ్గా నమ్మేదాన్ని. నాకంటె సులువుగా దగాతినేవాళ్ళుండరని నీకూ తెలుసు."

అద్దం అలా దేవుళ్ళాడ్డం చూస్తే నాకు పరమసంతోషమైంది.

చేతులు సరిగామడవని షర్టు, మాసిన పైజామా, నెలక్రితం కట్లుతెంచుకున్న జుట్టు, నాదవునా కాదా అనిపించే 'నా ముఖం' పీక్కుపోయిన కళ్లూ...అదీ నా రూపం. "మా మజాగా ఉందే అవతారం!" అనుకున్నాను.

విడిచి వెళిపోయేదే కదా అనే కాబోలు మా కాలేజీమీద అపూర్వమైన భక్తిభావం కలిగింది. ఆ కాలేజీ చరిత్రని నెమరువేస్తూ ఎంతసేపు కూర్చున్నానో ఆ గచ్చుమీద— తలెత్తేసరికి గోదావరిగాలి తియ్యగా గుసగుసలాడుతోంది, నా చెంపమీద ముఖాన్నాన్చి. గోదావరి అవతలిగట్టు ఎర్ర శాలువా చుట్టుకుంది. గాలి ఆసరాతో ఉషారుగా పోతోంది ఓ పడవ.

అలా చూస్తూ తిరిగి మైకంలో పడ్డాను. ఆ మహావాహిని మహిమ ఏమిటో కాని నన్ను ఇన్నాళ్లా వేధించే పీడకలలూ, గుండెమంటా తాత్కాలికంగా కన్నుమూశాయి.

...చప్పట్లు వినపడ్డాయి దగ్గరగా.....

"ఎంత పిలిచినా వినపడదేం. అంత తన్మయత్వం ఏమిటండీ."

ఉలిక్కిపడ్డాను. ఈ ఊళ్లో నాతో మాట్లాడే ఆడవాళ్ళెవరు! గాజుల గలగల లాంటి ఆమెనవ్వు విని తల ఎత్తాను. ఇంకా నవ్వుతోంది.

"ఓహో.....మీ....రా" అన్నాను, గొంతుకని బలవంతంగా ఉషారుచేసి. ఆమె ఇంకా గుర్తుకు రావడంలేదు. కాలేజీ అమ్మాయి కాకపోదులే అని ధైర్యం చెప్పుకున్నాను. ఒడ్డునపడ్డ చేపలా కొట్టుకుంటోంది మనస్సు.

ఆమె మళ్లీ నవ్వింది. ఈ మారు ఆ నవ్వులో కొద్దిగా వ్యంగ్యం కనపడినట్లైంది.

"మీ పేరు-రాజుకదూ" ఆమె మాట్లాడింది మొదట.

"అవును."

"నా పేరు—వసుంధర...కదూ."

"అవు...ను" అతికష్టంమీద అన్నాను

ఆమె కిలారున నవ్వింది.

నేను మందతప్పిన గొర్రెలా ముఖం పెట్టాను.

"ఫరవాలేదులెండి. మరిచి పోవడం— పోకపోవడం మన చేతిలో లేవుగా," ఊరడించాలని ప్రయత్నిస్తోంది.

"మిమ్మల్ని మరిచిపోవడం — మరిచి పోవడం కాదుగాని-ఈ వేళ ఎంచేతనో.."

"ఈ వేళ మీరు మీలా లేరంటారు."

"సరిగ్గా అంతే కాదనుకోండి. హోరు గాలి...ఇరవై రోజులక్రితం ఎగిరిపోయిన గడ్డిపరకల్ని ఓ క్షణంలో పోగుచేయడం చాలాకష్టం." రెండో వాక్యం నాలో నే ననుకుంటున్నా ననుకుంటూ అన్నాను.

అని తల పైకెత్తేసరికి-ఎంత సేపట్నుంచి చూస్తోందో ఏమో—ఆమె నన్ను చూపులలో తూస్తోంది. నేను ఆమెవేపు చూడగానే ఆమె గోదావరిలోకి చూడ్డం మొదలుపెట్టింది. ఎందుకో నన్ను నేను చూసుకున్నాను.

నేను పరమ అసహ్యంగా ఉన్నానని తోచింది.

"రండి అలా ఆ ఇసకలో కూర్చుందాం" వసుంధర దారితీసింది.

వసుంధర ఎలా, ఎవరిలా ఉంటుంది అంటే జవాబు దొరకదు. వసుంధర వసుంధరలాగానే ఉంటుంది అందంగానే ఉందనిపించింది నాకు.

వసుంధర ముక్కు సంపెంగపువ్వులా ఉండదు. కళ్ళు కలువరేకులలాగా ఉండవు. పెదవులకీ, దొండపండుకీ పోలిక లేదు...... కాని అందంగా ఉంటుంది ఆమె ముఖం.

భాషలో అందం పదాల కూర్పుమీద ఆధారపడి ఉంటుంది—కాని విడివిడిగా ప్రతిమాటా అందంగా ఉండాలని లేదు అందమైన మాటల్ని అర్థం, సందర్భం లేకుండా వాడి అసహ్యంకూడా కలిగించవచ్చు.

మహాకవి మధురగీతంలా ఉంటుంది వసుంధర ముఖం. ఎంత అందంగా ఉంటుందో అంతకి వెయ్యిరెట్లు ఆకర్షణీయంగా ఉంటుంది వసుంధర.

వసుంధర ముఖ్యాకర్షణ ఆమె మాట్లాడే తీరు ... అందులో అందానికి వ్యాఖ్యానం చెయ్యాలం మాటంతో అయ్యేపనికాదు ఆమె మాట్లాడితే సంగీతం వినవస్తుందని కాదు (పేరొకే పాడేవాళ్ళు మాట్లాడుతుంటే శ్రావ్యంగా వినబడ్తుందని నమ్మకం లేదు నా)

మరో ఆకర్షణ ఆమె నవ్వు. నవ్వింతవరకు అల్లా ఆకర్షించిన నవ్వు మరొకటి కనపడదు.

ఆమెతో నాకు కొద్దిగా పరిచయం ఉండాలి ఓమారు కాలేజీ మేగజీన్‌లో పడ్డ నా కథకి ఫస్టుప్రైజు వచ్చింది. కంగ్రాచులేట్ చేస్తానంటూ తయారైంది. నాకు ఆరోజుల్లో ఆడపిల్లలతో మాటాడ్డమంటే చాలా సిగ్గుగా ఉండేది.. అలాంటప్పుడు నన్నే అప్పుడు పొడుగుంటూ వాగించింది వసుంధర.

"ఇంకెక్కడికి వెళుతున్నారు? నీళ్ళలోకా" నా పాదాలప్పటికే తడిశాయి, నదినీళ్ళలో. ఎక్కడ దూకాను రమ్మన్నట్టు తల ఆడించింది ఇసుకలో కూర్చోండి. నేనూ కూర్చున్నాను.

"అంత పరధ్యానంలో పడ్డారేమిటి."

జవాబుకోసం తడుముకున్నాను

"దానికేం గాని చెప్పండి బాగా రాశారు!"

"ఏదో రాశానండి"

"మీది ఈ ఊరేనా?"


"కాదు."

"ఇంకా ఎందుకు ఇక్కడున్నారు?" అనడుగుతుందేమోనని భయపడ్డాను

"ఇంకా ఎన్నాళ్ళుంటారిక్కడ?" ఎంత చక్కగా అడిగిందో!

"చెప్పలేను. ఇక్కడే ఉండిపోవచ్చు."

"ఉన్నన్నాళ్ళూ మిమ్మల్ని కలుసుకుంటూ ఉండవచ్చుగా అభ్యంతరమా?"


మీ క్రొత్త చొక్కా
క్రుంగకుండా ఉండుటకు
'సాన్ఫొరైజ్‌డ్'
గురుతును గమనించండి

మామూలు బట్టతో తయారైన దుస్తులు క్రుంగిపోవును. కొంచెము క్రుంగినా సరే మీ మంచి చొక్కా పాడయిపోతుంది. కాని మీరు కొనే ప్రతి దుస్తుమీద సాన్ఫొరైజ్‌డ్ గురుతును గమనిస్తే, మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవు!

సాన్ఫొరైజ్‌డ్ గుర్తుగల బట్ట ముందుగానే, పూర్తిగా క్రుంగించ బడినది. కనుక ఎన్నో సార్లు ఉతికినా కూడ మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవు.

సాన్ఫొరైజ్‌డ్ గురుతును ఎల్లప్పుడూ గమనించండి!

సాన్ఫొరైజ్‌డ్ సర్వీస్, 'పారిజాత్', నేతాజీ సుభాష్ రోడ్,
మెరీన్ డ్రైవ్, బొంబాయి 2

రేడియో సిలోన్‌లో 'సాన్ఫొరైజ్‌డ్-కే-మెహమాన్' ప్రోగ్రామును వినండి.
ఆదివారములు మధ్యాహ్నము 12-45 గంటలకు 31 మీటర్లమీద.
మంగళవారములు రాత్రి 7-30 గంటలకు 41 మీటర్లమీద.

# ★ కథ సుఖాంతమే ★

"మహాప్రసాదం! అంతకంటేనా" అందా మనుకున్నాను. నా ముఖం మతాబాలా వెలిగిపోతోందేమో...వసుంధర నవ్వింది.

"ఏమైనా అబ్జెక్షన్ ఉందా?"

"ఎంతమాత్రం లేదు."

నవ్వాను. నవ్వి ఎన్నాళ్లైందో.

"మీ ముఖంలోది చంద్రకళండీ!" వసుంధర కనిపెట్టింది.

వసుంధర ముఖంలో ఉన్నది సూర్యకళ!

వసుంధర అవీ ఇవీ ఏమేమిటో చెప్పుకు పోతోంది. నేను ఊఁ కొడుతున్నాను... రాత్రి రెక్కలు విప్పుతోంది లోకాన్ని కప్పడానికి.

ఇంటికి పోదామని లేచాం. నేను చాలా తేలికయిపోయినట్లు తోచింది!

నేను నడుస్తూ ఆలోచిస్తున్నాను వసుంధర ఏదో తెలిసున్నవాణ్ణి మాట్లాడింది, స్నేహం అభిలషిస్తున్నట్లు కనిపిస్తుంది కూడాను. చంద్రుడే వచ్చి "నీ ఇంట్లో నే ఉంటా" నని పట్టింట్లో తిష్ఠవేస్తే సంతోషించనివాళ్లుండరు.

"మీకు ఈ దారులన్నీ కంఠతా వచ్చల్లే ఉంది. తల ఒంచుకునే సందులన్నీ నడిచేశారు!"

తలెత్తి చూశాను. సైనికుల్లా బారులు తీర్చి ఉన్నాయి లాంతరు స్తంభాలు.

"అంతే అనుకోవచ్చులెండి. ఇలా నే కాలేజీకి వెళ్లడం...రావడంకదూ."

"ఇదే మా ఇల్లు" అన్నది వసుంధర.

ఇదే! కాని కాలేజీకి వెళ్తూ వసుంధర కనబడే అవకాశం లేదు. ఎందుకంటే నేను తొమ్మిదిగంటలకే హోటలుకువెళ్లి అక్కడనుంచే కాలేజీకి వెళ్లేవాడిని. (ఆ మేడ పక్క సందులోనే రెండు లాంతరు స్తంభాలు దాటితే మా లాడ్జి,మురికొట్టలవా మొదలైన సర్వహంగుల్తోటి దర్శనమిస్తుంది.)

"ఆ అంబోతు పడుకుంది చూశారూ, పేవ్మెంటుమీద. ఆ మెట్లమీంచే మా రూంలోకి వెళ్ళాలి."

"దగ్గర్లోనే ఉన్నాంగా...తరుచు కలుసుకుంటూ ఉండచ్చు. గుడ్ నైట్." ఇంట్లో ఎలక్ట్రిక్ బల్బుకాంతిలో చురుక్కున మెరిసి మాయమైంది వసుంధర. తలుపు మూసుకుంది.

ఆ మేడ వసుంధర తల్లితండ్రిది. చిన్నప్పుడే వసుంధర తల్లితండ్రీ పోయారు. తాతగారివద్ద పెరుగుతోంది వసుంధర. ఇంటర్మీడియట్ పరీక్షకు వెళ్లింది.

నాకు స్వతహాగా జంతువులంటే ప్రేమ కాని అంబోతును అందరూ భక్తితో చూస్తారనికాబోలు...అదంటే నాకు మహా మంట కొచ్చేది. కాని, లాడ్జిముందు అంబోతును చూడగానే దాన్ని మేపాలని బుద్ధిపుట్టింది.

"బసవన్నా...లేవగానే నీ మొహమే చూసుకున్నావులావుంది ఈ వేళ!" దాని ముఖం నిమురుతూ అప్పుడేకొన్న అరటిపళ్లు అత్తంఅందించాను. అది ఆ బహుమానం తన జన్మహక్కన్నట్లు తాపీగా, నిర్వికారంగా స్వీకరించింది.

ఈలవేస్తూ గది తాళం తీసి లోపలికి వెళ్ళాను. స్విచ్ కోసం తడుముతుంటే అనుమానం వచ్చింది. 'రేపు వసుంధరని కలుసుకోవాలంటే ఇంటికి వెళ్ళాలా?'

తిన్నలు తిరుగుతాయని అనుమానం కలిగింది. వసుంధర తాతగారు "ఎవడీ అంటపెంకి?" అని అడిగితే! నేను వసుంధర క్లాస్మేట్నికూడా కాను. అదో పెద్ద తెగని సమస్యగా కూర్చుంది. ఎంత ఆలోచించినా పరిష్కారం కనపడటం లేదు.

విసుగెత్తి ఆలోచనలదారి మళ్లించాను.

నాన్న పరీక్షలముందు ఆఖరిసారి డబ్బు పంపాడు. ఆ డబ్బు అయిపోయింది. సేవింగ్సుబాంక్లో ఓ నలభై రూపాయల వరకూ ఉంది. మహా ఐతే ఓ నెల గడుస్తుంది దాంతో. ఆ తర్వాత?

నాకు ఈ దరిదాపుల్లో ఉద్యోగం యేం దొరకదని నాకు పూర్తిగా తెలుసు.

ఇంటికి వెళ్లిపోతే......

నా ఆత్మాభిమానం కరెన్సీనోట్లలో కాలి బూడిదౌతుంది.

తల బద్దలుచేసుకున్నా ఏం దారి కనపడటం లేదు.

ఇదీ పరిస్థితి.

తిరిగి ఆలోచన వసుంధరవేపు మళ్ళించాను. వసుంధరతో గడిపినదంతా తియ్యని కలగా తోచింది. కమ్మగా నిద్ర పట్టేసింది.

*   *   *

కళ్ళు తెరిచేటప్పటికి ముఖంమీద ఎండ పడుతోంది ఇంటికప్పులోంచి. ఎవరిదో గడియారం తొమ్మిది గంటలు కొట్టింది

బద్ధకంగా లేచి అద్దంలోకి చూస్తూ జుట్టు సవరించుకుంటున్నాను, కిటికీ ఎదట నిలపడి. పేవ్మెంట్ మాడిపోతోంది ఐనా అంబోతు నిన్నటిచోటనే పడుంది ఉంది కళ్లు మూసుకొని గతాన్నో గడ్డినో నెమరేస్తోంది.

రోడ్డుమీద మెరుపు మెరిసింది. ఇంటివారి గడియారం గంటలు కొట్టడం మొదలపెట్టింది.

ఇప్పుడున్న అవతారంలో కనపడ్డమా మానడమా అనుకుంటున్నాను. "హాలో గుడ్ మార్నింగ్" అంటూ ఆమె వచ్చేసింది.

గడియారం గంట విని "తొమ్మిదా... పదా" అని అడిగింది.

"తొమ్మిది. అప్పుడే ఎక్కడికి బయల్దేరారు?"

"అప్పుడే ఏమిటి! ఓహో మీ కిప్పుడేగ తెల్లవారింది! అవునులెండి. అట్టే ఏం లేదు. క్లాస్మేట్ శ్యామలాలో మార్నింగ్ షో మంచిది ఉంది 'బ'..."

"తొమ్మిదిముప్పావుకిగా షో మొదలు. ఇప్పట్నుంచి ఎందుకు...!"

"అయితే మరీ మంచిది. ఇక్కడే కూర్చుంటా."

నేను చాలా ఇబ్బందిలో పడ్డాను. నా మంచం, పై పడక చూస్తే అది ఎవరూ మనుషుల కుద్దేశించిందనుకోరు. కుర్చీ నిండా పుస్తకాలున్నాయి. టేబిల్ మీద న్యూస్ పేపర్లు, తలనూనె, నేను సంవత్సరం క్రితమే విసిరేద్దామనుకున్న చెప్పుల జత, ఇంటివారబ్బాయి ఓనాడు సైకిలు తుడిచిన గుడ్డముక్క...ఇంకా ఎన్నో వింత వస్తువులు ఇరుక్కుని కూర్చున్నాయి. ఇవన్నీ చూసి సన్నగా నవ్వుతోంది ఆ అమ్మాయి-వసుంధర


"కూర్చోండి" అన్నాను. ఎక్కడ కూర్చోమని!

"కూర్చుంటాలెండి ఏదైనా పుస్తకం వెతుక్కుని..." అంది. తరువాత దృశ్యం చూడకపోవడమే మంచిదని, నేను బావికి దారితీశాను. పెరట్లోకి పోయి కిటికీలోంచి తొంగిచూశాను. పెళ్లికూతురులా ముస్తాబై వచ్చింది-పాపం. నా బట్టలపెట్టెమీద ఓ న్యూస్ పేపరు పరిచి కూర్చుంది. బరువుగా నిట్టూర్చి స్నానానికి పోయాను.

నేను తడితల తుడుచుకుంటూ వచ్చి తెల్లపోయాను గదిని చూసి.

గదిలోని వస్తువుల్లో విప్లవం వచ్చింది-ధర్మబుద్ధి వెల్లివిరిసింది అంతవరకూ కూర్చొని దురాక్రమణ చేసిన పుస్తకాలు ఉచితస్థానం చేరుకున్నాయి. ఏడాదిక్రితం పింఛను


## కలవరపడు స్త్రీలకు



"కుమారి" (మాత్రలు) మరువకండి మీ ఆరోగ్యం రక్షించును. చింత అనవసరం

వెల (సాదా) రు. 3/-

(స్పెషల్) 5/-

(ఎక్స్ట్రా స్పెషల్) 8/-

పోస్టేజీ ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.

స్టాకిస్టు: Indo Medical supplies

No 3 Pauliappan st, Seven wells

Madras - 1.

పుచ్చుకున్న చెప్పులు 'గిలటైన్'కు పంపబడ్డాయి. గది 'భూగోళమే' మారిపోయింది. ఆమె శ్రమపడిందే అని కొద్దిగా సిగ్గు కలిగింది.

“వసుంధరా దేవిగారూ! మీకు మీ అద్భుత పనికి హృదయపూర్వక థేంక్స్.”

“అదేం భాషండీ ... అదేం భాషండీ!” వసుంధర ఉప్పెనగా నవ్వుతోంది. నాకూ కూడా నవ్వొచ్చింది.

హఠాత్తుగా వసుంధర ఒడిలో ఉన్న ఓ పుస్తకం కిందపడి కళవళపడ్డాను. అది నేను కథలురాసే పుస్తకం నా రహస్యం బయట పడింది. ఇంకా ఆమె సరిగ్గా చూడలేదేమో, వెళ్ళి ఆ పుస్తకం లాక్కుంటే!

మర్యాదగా అడుగుదామనుకున్నాను. గుటకలు మింగాను.

“అమ్మాయిగారూ మీరు నా రహస్యాల్ని దోచేస్తున్నారు. అన్యాయం!”

“అబ్బాయిగారూ మీరు నిజాన్ని దాచేస్తున్నారు. అనవసరం.” వెక్కిరింపుగా సాగదీసుకుంటూ సమాధానమిచ్చింది. తరువాత సీరియస్‌గా “మీ రహస్యాలు మీ దగ్గరే ఉంచుకోండి. స్నేహితులమధ్య రహస్యాలుండడం — ఉంటాయనుకోలేదు నేను” అని ఆ పుస్తకం నాకిచ్చేసింది.

ముచ్చటగా మూతి ముడుచుకు కూర్చొంది. నాకు కొద్దిగా బాధ కలిగింది ఆమె ఈ విషయాన్ని అంత సీరియస్‌గా తీసుకుంటుందనుకోలేదు. నేను మాత్రం! ఆమెకు నా పెన్ నేమ్ తెలిస్తే నాకు ఉరి పడుతుందేమో అన్నట్లు ప్రవర్తించాను.

పెన్ నేమ్ బయటపడితే ఉరితియ్యరు గాని-ఊపిరి సలపనివ్వరు.

“ఈ మధ్య మీ కథొకటి చూశానండి. వోడ్‌హౌస్ ధోరణిలో రాశారు. చచ్చాం నవ్వలేక.” వోడ్‌హౌస్ ధోరణిట! అది ఎంత నిజమో నాకు తెలుసు. నేను సిగ్గుపడి ముక్కునుంచి చెవులవరకూ కందిపోతాను. ఎంత తియ్యగా ఉన్నా అది అబద్ధమేగా! ఏదో చచ్చుసమాధానం కుంటుకుంటూ వస్తుంది నా నోట్లోంచి.

“కాని మీ కథలో...కథేం కనపడదేం!”

“హాస్యప్రధానమైన రచనల్లో అది సామాన్యంగా జరుగుతూనే ఉంటుంది. వాటిలో శైలీ, వాక్యచమత్కృతీ-వంటివి తప్ప•కథ ఏమిటి అని చూస్తే శూన్యం ఎదురుకావచ్చు.”

“అంచేతనే కాబోలు. ఈ మధ్య ప్రతీ చెత్తా పత్రికల కెక్కుతోంది. కాఫీ తాగేరా — నేను తాగాలి మరి వెళ్ళొస్తాను.” నేను వెంటనే షోడా కొట్టుకోసం చూస్తాను.

కాని వసుంధర ఆ జాతిలో ఎలా చేరుతుంది! చాలా మంచిపిల్ల వసుంధర.

నేను పగటివేషం ముగించి ఆమె వేపు చూశాను. ఆమె నాకేసే చూస్తున్నదల్లా మొగం తిప్పేసుకుంది. మాట్లాడ్డానికి సిద్ధంగా లేదన్నమాట! ఎంతవరకు సాగుతుందో చూద్దాం అనుకున్నాను. “సొగసుకత్తెలకి అలకలు కూడా ఓ శృంగార మేనండి” అంటాడు కరటకశాస్త్రి!

నేను తాళంకప్ప పట్టుకవెళ్ళి గది బయట నిలబడ్డాను. తలవంచుకుని విసురుగా గది బయటకు వచ్చింది.

తలవంచుకునున్నా వాలుగా చూస్తోంది. నేనూ చూడనట్టు నటిస్తూనే చూస్తున్నాను. పేవుమెంటుమీకే నడిచేం కనుక ప్రమాదాలేం జరగలేదు.

హాలులో కూర్చున్నానన్నమాటేగాని రెస్ట్ లేకుండాపోయింది. ఒకవేళ నిజంగానే కోపం వచ్చిందేమో. ఎలాగా తేల్చుకోవడం?

ఇంటర్వల్ వరకూ స్క్రీన్ మీద దృష్టే లేదు. ఇంటర్వల్‌లో రెండు డ్రింకులు తీసుకున్నాను. ఒకటి నేను తీసుకుని ఆమె వేపు చూశాను. తీసుకోమన్నట్లు తల అటు తిప్పేసింది. ఆ తెచ్చిన వాడిచ్చిన డ్రింకు తీసుకుంది. నాకు కొద్దిగా ఉపశాంతి కలిగింది.



HVM. 264-50 TL

# ★ కథ సుఖాంతమే ★

పిక్చరుమీద దృష్టి మళ్ళించానుకాని ప్రారంభం తెలియక ఏదో అయోమయంగా వుంది. వసుంధర పిక్చరు చూడ్డం మానేసి నావంకే చూస్తోందని గమనించి నేను పిక్చరుమీదే దృష్టి కేంద్రీకరించాను.

లైట్లు వెలిగాయి. హాలు బయటపడ్డాం.

"సర్వస్వం కోల్పోయిన హీరోయిన్ విషం తీసుకుందామని డాక్టరు రూంలోకి దొంగతనంగా వెళ్ళి అక్కడ పంచ్ చదువుతూ కూర్చుందేమండి?" వసుంధర జాలిగా చూస్తూ మాట్లాడింది.

బతికాన్రా అని స్వేచ్ఛగా ఊపిరి పీల్చాను. కాని ఆ దృశ్యం చూసే భాగ్యం చిక్కలగలేదు. "దేన్ని గురించి మీర నేది?" అన్నాను.

"దేన్ని గురించా! అదిగో ఆ మేకని లాక్కుపోతోందేం...ఆ అప్పలమ్మని గురించి— అప్పలమ్మ అంట్లు తోముదామని బావిదగ్గరకు వెళ్ళి భగవద్గీత ఎందుకు చదివిందీ అని" విసురుగా అంది.

నాకూ కోపం వచ్చింది. నేను మొదటి సగం చూడలేదు నిజమే. తను రెండో సగం చూడలేదుగా! నా తప్పేమిటి!

"ఓ అదా! హరిశ్చంద్ర నాటకంలో అక్షరాలురాని అభాగ్యుడు సంస్కృత పదాలు వేసి మత్తకోకిల ఆశువుగా చదవలేదూ. ఎందుకు చదివాడూ!"

"ఎందుకా! సంస్కృతానికి, సంస్కృతికి దగ్గర సంబంధం ఉంది కనుక" తడుము కోకుండా సమాధాన మిచ్చింది వసుంధర.

ఆ జవాబుతో నా శరీరంలో 'భూకంపం' వచ్చింది. నవ్వుతో పేగులు కదిలిపోయాయి. వసుంధరా నవ్వేసింది.

మా కలహం అందంగా అంతమైంది— మా సాన్నిహిత్యం మరింత అయింది, ఆ కలహం మూలంగాను.

మా సమావేశాలు వసుంధర మేడమీదనే జరుగుతూండేవి. ఆ మేడపైన మూడు గదులూ ఎదురుగా విశాలమైన డాబా ఉన్నాయి. పెరట్లో కొబ్బరిచెట్లు మూడు పట్టగోడని తల ఆనిచి-డాబామీదికి దల్లగా చూస్తూంటాయి. అటువంటి ఆ మేడ అంతటికి రాణీ వసుంధర. వసుంధర తాతగారు క్రిందనే ఉంటారు.

వసుంధరకి తాతగారిచ్చిన ఓ చిన్న లైబ్రరీ ఉంది. ఓ కేరమ్సుబోర్డు, చిన్న చక్కని బాంజో ఇవీ వినోదసాధనాలు. పేకముక్కల పేర్లు కూడా తెలియవు వసుంధరకి.

ఒక ఆదివారం. ప్రయివేటుకి సెలవు. ఉదయం ఏడు గంటలకే వసుంధర రాజ్యంలో తిష్ఠ వేశాను.

"రాజూ! నేను స్నానంచేసి వస్తాను. అంతదాకా ఈ పుస్తకాలు చదువుకో. అల్లరి చెయ్యకేం." వసుంధర మెట్లుదిగి మాయమైంది. మే మిద్దరం కలిసి 'అండీ' ని ఎక్కడో దాని ఖర్మానికి ఒదిలేశాం.

కర్ర చప్పుడు వినిపించింది. వసు తాతగారు. మూడు నెలలయినా ఆయన కంట పడలేదు నేను. ఈ వేళ నాకు ఏదో మూడిందనుకున్నాను. నేను అక్కడికి ఏ హోదాలో వచ్చిందీ చెప్పమంటే... నేను వసుంధర క్లాసుమేట్ నేనా కాను. ఆయన కర్ర పైకెత్తి 'ఒన్...టూ...త్రీ...' అంటే...... మొండిగా తల ఒంచుకున్నాను పుస్తకం మీదికి.

గదిలోకి వీడపడింది. లేచి నిలబడ్డాను. ఆయన చిఱునవ్వుతో 'కూర్చో నాయనా కూర్చో' అన్నారు.

ఆయన పడకుర్చీలో కూర్చుని ఓ నిమిషం కళ్ళు మూసుకు తెరిచి 'నీతో మాట్లాడదామని ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నాను. నీ గురించి కొంత తెలిసిందిలే." ఊపిరి బిగపట్టి వింటున్నాను. "నీ కథలు కూడా చూశాను."

"అవును కాని...మా వసుంధర నిన్ను ఒక్కరోజు చూడకపోతే ఉండలేదోయ్. పిచ్చితల్లి. కాపరానికివెళ్తే ఎలాగో? అక్కడ ఏలాగో సరిపెట్టుకుంటుందిలే." ఉలిక్కి పడ్డాను. కాపరం ఏమిటి! ఆయన గ్రహించాడు.

'వసుంధరకి పెళ్ళియింది బాబూ... తొమ్మిదో ఏట అయింది' ఆయన కథంతా వివరించి చెప్పారు.

బొమ్మల పెళ్ళిళ్ళ రోజులలో-తినే వస్తువులు మాత్రమే తియ్యగా ఉంటాయనుకునే తొమ్మిదేళ్ళ వయస్సులో-వసుంధరకి పెళ్ళయింది. ఆమె మొగుడు అప్పుడు ఇంజనీరింగు చదువుతున్నాడు.

'అతని కిప్పుడు క్షయవ్యాధి. రెండేళ్ళనుంచి శానిటోరియంలో ఉంటున్నాడు. అదేంవ్యాధో కాని అంతూ దరీ కనపడటం లేదు......" వసుని మాడి ఆయన ఆగిపోయాడు....గది విడిచి సాగిపోయాడు.

వెన్నెల వెలుగులో సాలెగూడు ఎంతో మనోహరంగా ఉంటుంది. మామూలుగా చూస్తే జుగుప్స కలిగించే ఆ దారాలకే వెన్నెల వన్నె తెస్తుంది.

నిన్న గదిలో పడుకుని సాలెగూడుని చూసి అదే అనుకున్నాను. 'నా లైగూడూ అందుకే నిన్ను ఉండనిచ్చాను. నా గదిలోకి పగలుకూడా వెన్నెల వస్తుంది. తెలుసా" అన్నాను. అన్నానో లేదో వసుంధర గదిలోకి వచ్చింది.

వసుంధర ఒచ్చి నా జీవితంలో నే వెన్నెల పరిచింది. సాలెగూళ్ళు అందంగా ఉంటాయి ... తుమ్మముళ్ళు ముద్దొస్తూ ఉంటాయి లేకపోతే నాన్నమాట వింటే ఒచ్చే ఆ కట్నం, ఆ స్త్రీలో నా కొన్న వాటా, బెజవాడలో మేడా ఒదులుకుని ఈ పూళ్ళో మొద్దబ్బాయిలకు అక్షరాలు రానిస్తూ ఆనందించగలిగేవాణ్ణా!

"దేవుడా ఈ కలలోంచి నన్ను కదల నివ్వకు - నన్ను కదిపావా కలలు లన్నీ నన్ను కాల్చి మసిచేస్తాయి జీవితాన్ని భ్రాంతిగానే అంతంకాని ప్రభూ" అదీ నా ప్రార్థన.

కాని ఈ వేళే తెలిసింది కల త్వరలో కరిగిపోక తప్పదని వసుంధర భర్తకి రోగం తగ్గితే కాపరానికి తీసుకుపోతాడు. తగ్గక యావజ్జీవం బాధపడితే వసుంధర ఏడుస్తూ జీవిస్తుంది. ఏమైనా వసుంధర - నేను చెరో దారీ చూసుకోవలసిందే.

"తాతయ్య ఏమంటాడు రాజూ" వసుంధర తడిజుట్టు ఆర బెడుతూ అడిగింది. నేను బలవంతంగా నవ్వి "నా కథలలో భాష బాగులేదన్నారు. కావ్యాలూ, ప్రబంధాలు చదవమని సలహా ఇచ్చారు" అన్నాను.

"తాతయ్య అంతేలే. చాలా మంచి తాతయ్య కదూ రాజూ. మంచివాడు కాకపోతే నన్నిలా తిరగనిచ్చేవాడా."


"అవునౌ" అన్నాను.

ఆపూట నేను భోజనం చెయ్యలేదు, వసుంధర జీవించటం లేదు...నటిస్తోంది. అంత సంతోషంగా ఎలా కనిపిస్తోందో.

వసుంధర నాతో మామూలుగా నే మాట్లాడుతోంది. ఆమె అలా ఉండగా లేంది నా కింత గుండెబరు వెందుకో!

పది, పదిహేను రోజులలో నెత్తు కోలుకున్నాను. తిరిగి నవ్వుతూ... పేలుతూ... రోజులు దొర్లుకుపోతున్నాయి

ప్రయివేట్లు సజావుగా నే సాగుతున్నాయి కథలమీద ఏదో ఒస్తోంది హాయిగా జీవిస్తున్నాను. కాని నా అంత ఆనందంగా ఎవరూ ఉండరని నా నమ్మకం. ఎందుకంటే వసుంధరలాంటి అమ్మాయి వసుంధరే కనుక.

కాని ఎప్పుడు ఏం వినవలసివస్తుందో అనే భయం అప్పుడప్పుడు వచ్చేది. నవ్వుల జల్లుల ఆ అనుమానం అణిగిపోయేది.

వసుంధర తాతగారు విద్యాశాఖలో పని చేసి రిటైర్ అయ్యారు. ఆయనకు తెలియని ప్రాచీన కవి లేడు. రోజూ నాచేత అవే చదివించేవాడు. నా జన్మ తరించిందనుకున్నాను. రెండేళ్లు కలలా గడిచాయి.

కాని...కల కరిగిపోతుంది ... పక్షులు వేరు వేరు గూళ్లు వెతుక్కుంటాయి అనే భయమే...

అలా రెండేళ్లు గడిచేక...ఒక రోజున వసుంధర తాతగారు ఏదో పనిమీద కాశీ దాకా వెళ్లారు. సాయంగా వాళ్లఇంట్లో ఉంటున్నారు—

పౌర్ణమి. వసుంధర మంచంమీద పడుకుని చంద్రుణ్ణి చూస్తోంది. నేను పడక్కుర్చీలో పడుకుని ఎంకిపాటలు చదువుతున్నాను. "ఈ రేయి వెన్నెల్ల నేరవా రాజా... యెన్నెలల సొగసంత యేటిపాలేనటర!" ఆపాట చదివి ఆపుస్తకాన్ని కళ్లకద్దుకున్నాను. చదువుతుంటే నిద్ర పట్టేసింది నాకు తెలియకుండానే.

బంగారుతల్లి... తొమ్మిదో ఏట పెళ్లి చేసుకొంది. భర్త ఇంజనీరు. ఆమెకేం కొదవ! కావలసినంత ఐశ్వర్యం. మేడ ఉందా లేదా! నాకు అసలు విషయం గుర్తొచ్చి ఏడుపొచ్చింది ... "పరపురుషుని తాకని వాళ్లను పతివ్రతలంటారు. భర్తను కూడా తాకలేదు వసుంధర. వసుంధరా! నువ్వు దేవతవి." అంటూ కేకను పెట్టాను......

పది రోజులు గడిచాక వసుంధర భర్త చనిపోయాడు. వసుంధర కప్పుడు అరవై ఏళ్లు.

'సంసారం లేకపోయినా వైధవ్యం తప్ప లేదు రాజా" వసుంధర గుండె పగిలేలా ఏడిచింది నన్ను చూసి. నాకూ ఏడుపు ముంచుకు వచ్చింది. ఇంకేం సముదాయించను!

* * *

నేను ఏడుస్తూ మేల్కొన్నాను. గాభరాగా చుట్టూ చూశాను వసుంధరకోసం. వసుంధర కనిపించలేదు. మంచంమీద ఉండాలే. ఏమైంది! నా కాళ్లు లబలబలాడుతున్నాయి మనస్సు అనేకవిధాల పోయి ముచ్చెమటలూ పోశాయి. దారుణమైన కల... తిరిగి జ్ఞాపకం వచ్చి నిలువెల్లా కంపించి పోయాను వసుంధర ఏమైంది!

అతికష్టంమీద మేడమెట్లవరకూ నడిచాను. అక్కడ కూలపడ్డాను. ఎక్కడో పదకొండు గంటలు కొట్టారు. చెట్లు తలలాడిస్తున్నాయి.

వసుంధర మెట్లెక్కుతోంది తడబడుతూ అంది. "ఆయన పోయారుట రాజా. మనం తెల్లవారుఝామున బయల్దేరాలి. ఈ విషయం తాతయ్యకెలా తెలియడం. ? టెలిగ్రాం ఇస్తావా?" చెప్పులకోసం పరుగెత్తాను.

* * *

తిరిగి పౌర్ణమి వచ్చింది. డాబామీంచి చూస్తే లోకమంతా స్వర్గలోకపు 'సెట్' లా ఉంది. వసుంధర పక్కని నిలపడింది వచ్చి.

"వసూ! మనం రిజిస్ట్రారు దగ్గరకు ఎప్పుడు వెళ్దాం!"

"రేపు" ముసిముసి నవ్వులు నవ్వింది.

తోడుదొంగల్లా ఒకరి ముఖంలోకి ఇంకొకరం చూసుకున్నాం.

ఎల్లాగైతేనేం. అమ్ముడుపోలేదు నేను! ★

వసుంధర భర్త రోగం అలాగే ఉండి పోయింది. వసుంధర వెన్నెలరాత్రులు మంగళసూత్రంమీద కన్నీరభిషేకిస్తూ గడిపింది ఎన్నెళ్లో. ఓసారి నన్ను చూసి "కన్నీటి కళ్లకి వెన్నెలేం కనపడుతుంది. నా బతుకింతే రాజా. నువ్వుకూడా ఎందుకు నా చీకటి పంచుకుంటావు. పోయి పెళ్లి చేసుకో" అంది వలవలా ఏడుస్తూను. 'ఛీ! నేను పెళ్లి చేసుకుంటానా, నీ వాస్థితిలో ఉండడంచూసి' అన్నాను.

నేను పిచ్చెత్తినట్లు జీవిస్తున్నాను బడి పంతులుగా. పిచ్చి మేష్టారు అని పేరు నాకు. నేను ఉద్యోగంచేసి కళ్లకు చత్వారంజోడు జుత్తుకి వెండిరంగూ...నోటికి పెట్టుడుపళ్లూ ఆర్జించాను. నాకు మతినిలకడ పోయింది కాని పిచ్చాసుపత్రికి మాత్రం దూరంగా ఉంటూ వచ్చాను.

ఓరోజున వసుంధర తెల్లటిజుట్టు విరబోసుకుని నాదగరకువచ్చి 'పెళ్లాడిన కన్యని రాజా... పెద్దదాన్నైపోయాను. నువ్వు పెళ్ళిచేసుకోలేదా! ......నాకని నీకూడా పట్టిందా. అయ్యో రాజా" అని ఏడుస్తూ వెళ్ళిపోయింది తలగోడకేసి కొట్టుకుంటున్నాను. పలుగురూ వచ్చి ఆపారు. పిచ్చిగా వాగుతున్నాను. "నన్ను చావనివ్వండి. నా హృదయం చచ్చిపోయింది. నా ఆత్మ చచ్చిపోతుంది. నేను శాశ్వతంగా ఉంటానా నేను సిగరెట్లు కాల్చను. వసుంధర వెళ్ళిపోయిందిగా...వసుంధర వెళ్ళిపోయింది...

డ్యూమెక్స్
బెబి ఫుడ్
వారికి డ్యూమెక్స్‌ను యిచ్చి వారెట్లు పెరుగుదురో
చూడండి!